పొదలఁ బూవులు గోయఁ బోయెనో లేక - వెదుక నొండొకజాడ వెడలెనో కాక ?
సరసులఁ గ్రీడింపఁ జనియెనో కాక - కర ముగ్రమగుభీతిఁ గ్రాఁగెనో కాక ?
డాసినపులులకై డాఁగెనో కాక - యాసునఁ గొని యెక్కడఁ దేగెనో కాక ?
యేచందమో నాకు నింతయుఁ దెలియ - దేచందమున సీత యిందులో లేదు ?"
అని వితర్కించుచు నాపర్ణశాలఁ - జనఁ జొచ్చి లోపల సకలంబు వెదకి
జానకి నాపర్ణశాలలోపలను - గానక ప్రాణముల్ కలఁగి కంపించి
మన మెల్ల చెడి మేను మ్రాన్పడి బోధ - మనురవి శోకాబ్ధి న స్తమించుటయు
భ్రాంతియనుచీఁకటి ప్రబలమై పర్వి - యంతరంగము గప్పి యక్షులు గప్పి
మరలెడి ధృతిఁ గప్పి మానంబుఁ గప్పి - నెరసినవికలుఁడై నేలకు వ్రాలి
"వదలక సీతకై వగచెడి నన్నుఁ - బ్రిదిలి పోనీక నొప్పించె నీవగలు !
యీవల నాకిపు డేత్రోవ వచ్చె - నేవెంట ధరియింతు నింక నీవగల ?
నేమెయి వచ్చితి మిక్కాననముల - కేమాట లాడుదు నితనితో నింక
వేనన్న నితనికి నితఁడు నాతమ్ముఁ - డేను సీతఁడు గూడి యెట్లు ప్రేఁగెదము,?"
అని విచారము బుద్ధి నణుమాత్ర మైన - మనుపనేరక రాముఁ డుల్లంబుఁ గలఁగి

## —: శ్రీరాముఁడు ప్రలాపించుట :—

మదనవేదనల నున్మత్తుచందమునఁ - బెదరి చూచుచుఁ దనమెం పెల్ల మఱచి
తనుమధ్య సీవింత తడవెందుఁ బోయి - తని చూచు నిందు రమ్మని చేరఁ బిలుచుఁ
బ్రియ మొప్పఁ బైఁబడుఁబెనచిరాఁ దిగుచు-బయలు కౌఁగిటఁ జేర్చుఁ బలుమాఱువగచు
నొయ్యన నూరార్చు నొకకొంతవడికి - నొయ్యన దనలోన నొకకొంత దెలియు
"నక్కటా ! సౌమిత్రి ! యవనీతనూజ-యెక్కడఁ బోయెనో యేమైనయదియొ?
పెలఁదియడుగులచొప్పు వెదకియుఁ గాన - జలజాక్షి యాపర్ణశాలలో లేదు
ఏదెసఁబోయెనో యిందీవరాక్షి ? - కాదొకో యిది దండకావనభూమి ?
యీదెస గాదొకొ యిది పర్ణశాల ? - కాదొకో రాముఁడ ? కానొకొ నేను?
ఐన నాప్రాణంబు లకట ! యీబొంది - లోన నెట్లున్నవి లోలాక్షిఁ బాసి ?
పూని యీయెడఁ బ్రాణములతగుల్ రోసి - తానును దివికేఁగ దలఁచితి నేనిఁ ?
వ్రతము చెల్లింపక వచ్చె పీఁడెట్టి - సుతుఁ డంచు నను గణించునె దశరథుఁడు ?
కాదేని వ్రతము సాంగంబుగాఁ దీర్చి - మేదిని పాలింప మిన్నక పురికి
జనినచో మిథిలఁ దచ్చటికి రా నతనిఁ - గనుఁగొనఁగా సిగ్గు గాదొకో నాకు ?
నటుగాన నన్ను నీయడవిలో విడిచి - పటుబుద్ధిఁ బురి కేగి భరతుని గాంచి
తనయనుమతి సర్వధరణిఁ బాలింపు - మని చెప్పి కైకకు నాసుమిత్రకును
గౌసల్యకును జనకజ చన్న తెఱఁగు - నాసుద్దియును దెల్పి నను మది నిల్పు"
మని రాఘవుఁడు తెప్ప లల్లన వ్రాల్చెఁ - జనకజ మును పర్ణశాలలోనుండి

గా నుండు నొండొకగతిఁ జిత్తవృత్తిఁ - గాన దీకల్యాణి కడుముద్దరాలు
రావణుపనుపున రాక్షసస్త్రీలు - వేవురు వేవేల విధముల వచ్చి
తఱిమి నొప్పింతురు దారుణక్రియల - వెఱపింతు రలఁతురు వెడ్డు వెట్టుదురు
ఇన్నియుఁ జేయంగ నెంతయు సాధ్వి - త న్నింత మఱవదు తలఁక దెంతయును
యందె చిత్తంబు నిలిపి సర్వంబు - నీయధీనము చేసి నిల్చె నీయింతి ;
కొమ్ము నెమ్మి నీకమలాక్షి నింకఁ - గైకొనకుండుట గాదు ధర్మంబు ;"
ని పావకుఁడు వల్క నారామవిభుఁడు - దనమది నొక్కింత తడవు చింతించి
యాదిదేవుండు బ్రహ్మాదులు వినఁగ - నాదేవసభలోన నప్పు డిట్లనియె.
నీయింతిదెసఁ బాప మింతయు లేదు - నాయెడఁ దప్ప దున్నతచిత్తురాలు ;
అవును భక్తియు విమలశీలంబు - నెఱుకయు ధైర్యంబు నీయింతియందుఁ
ల దెఱుంగుదు నట్టుగాక దైత్యునకు - మెలఁతుక గదియరామియు నెఱుంగుదును ;
అధిగతబహుదోషుఁడగు దశగ్రీవుఁ - డధికబలోన్మత్తుఁడై కొనిపోయి
వనవినోదారామతరుమధ్యసీమ - నునిచిన జానకి నూరక తెచ్చె ;
"మీఁద రఘురాముఁ డిట్టికాముకుఁడు-గలఁడె ? దుష్కీర్తికిఁ గలఁగఁ డేమియును"
పని లోకమునఁ బుట్టు నపవాదమునకు - జనకజ నిబ్బంగి శాసింపవలసెఁ ;
శంక లన్నియుఁ గడతేరె నింకఁ - మెలఁతుకఁ గైకొంటి మీమాట వింటి ;"
సమీపంబున నద్దేవి నుండఁ - బనిచి రాఘవుఁడు చూపఱు చూడ నొప్పె.
నుండి రోహిణిదేవియుఁ దాను - నవిరళప్రభ నొప్పు నమృతాంశుభంగి
దయ్యఖిలలోకారాధ్యచరణుఁ - డొప్పు మహోల్లాస ముల్లంబు నిండ
మహాదేవుఁ డాశ్రితకల్పతరువు - రాముఁ గనుంగొని రాగిల్లి పలికె ;
వ్వఁ డుద్యోగించు నింతటిపనికి ? - నెవ్వఁడు సాధించు నీజగద్ధితము ?
కంటకుఁడు త్రిలోకభీకరుఁడు - నాకాదిలోకప్రణామసాధకుఁడు,
లోక విద్రావణబలుఁడు - రావణు మర్దింప రా దెవ్వరికిని ;
తోఁ బగఁగొని వీనిపై విడిసి - వీని నివ్విధిఁ జంపి వీనిఁ గాల్పించి
విక్రమక్రమప్రౌఢిమ మెఱయఁ - గలరె లోకమున నెక్కడనైన మగలు ?
వణునిఁ జంపి తనఘ ! నీవలన - నీరేడుభువనము లిటమీఁద బ్రదికె ;
ంద్రి దశరథమేదినీనాథుఁ - డేతెంచె దివినుండి యీయొప్పుచూడ ;
విమానారూఢుఁడై యున్నవాఁడు - త్రిదశగణాధీశదీప్తుఁడై వాఁడె !
ద్ధితకృత్యుఁ డగుసత్యనిధికిఁ - బూజానమస్కారములు సేయఁ బొమ్ము ;"
లు ఏడు రఘురాముఁ డభిరామశీలుఁ - డనుజన్మయుక్తుఁడై యవనీశునకును
వప్రేమంబు నెలకొన నపుడు - దండప్రణామముల్ దగఁ జేయుటయును
సమ్మదమునఁ జేనిండఁ గూర్చి - యెత్తి కౌఁగిటఁజేర్చి యునవంశుఁ డనియెఁ.

ననిలోనఁ దెగిపడ్డ యగచరు లపుడు - ఘననిద్ర మేల్కాను కైవడిఁ దోఁప
నమరులవరశక్తి నద్భుతం బెసఁగ - సమరోర్విఁ నందఱు సప్రాణు లగుచుఁ
జనుదెంచి యారామచంద్రుని వేడ్కఁ - గనుఁగొని హర్షించి కలయ మ్రొక్కుటయుఁ
ననరార నందఱ దయతోడఁ జూచి - జనలోకనాథుండు సంతోష మొందె.
నంత విభీషణుం డారాముతోడ - నెంతయు భక్తితో నేర్పడఁ బలికె.
"దేవ ! రాఘవ ! ధరాధీశ ! నీవింక - వేవేగ లంకకు వేంచేసి, యచట
నవిరళమతితోడ నభిషేక మిప్పు - డవధరింపఁగ వేళ" యనిన రాఘవుఁడు
రితశిరోజటాభారవల్కలుఁడు - భరతుఁ డక్కడఁ దపోభరమున నుండ
తనిఁ జూడక మాకు ననుచితం బిచటఁ - జతురభోగక్రమసముచితక్రియలు"
నుటయు నుచితజ్ఞుఁ డగువిభీషణుఁడు - ఘనభక్తియుక్తిమైఁ గడఁక దీపింపఁ
నకపాత్రంబుల గంధాక్షతములు - ఘనరత్నభూషణకనకాంబరములు
ణ్యానాదములతోఁ బుణ్యులతోడఁ - బుణ్యచిహ్నములతోఁ బుణ్యభామినులఁ
నిచి తెప్పించి నిర్భరభాగ్యధనుఁడు - వినయాభిరతి వినువీథి నందంద
రదుందుభులు మ్రోయ సురలునుతింప - సరసాక్షతముల సేసలు నిండఁ జల్లి
మలక్ష్మణులకు రాజీవనేత్ర - భూమినందనకు నప్పుడు గట్ట నిచ్చె.
ంత రాముఁడు నిశ్చలానందుఁ డగుచు-నెంతయుఁ బ్రియమంది యింపొందఁబలికెఁ.
గడుఁబెద్దకార్యము గ్గలవు మాకింకఁ - దడయుటగా దయోధ్యకుఁ బోవవలయు"
నుటయు రాముని నావిభీషణుఁడు - కనుఁగొని భక్తితోఁ గరములు మోగిచి,
క్షణరణకేళిఁ బేర్చి రావణుఁడు - రోషించి మును కుబేరుని గెల్చి కొన్న
ష్పకం బున్నది పురుహూతలోక - పుష్పకక్రమమహాద్భుతవేగ మరయ
లమి నాపుష్పక మెక్కి సమ్మదము - వెలయ నయోధ్యకు వేంచేయవలయు !"
వ విని రఘురాముఁ డనుమతించుటయుఁ - జని మహాసంభ్రమసంప్రీతు లొప్ప
దివైభవముల నమరుపుష్పకముఁ - గరమర్థిఁ దెచ్చె రాక్షసకులేశ్వరుఁడు
వణు లోకవిద్రావణు శక్తి - భావించి యెంతయు భయమును బొంది
తిముతిఁ గదలుప ననిలుండు గదియ - వెఱచునో దీపము ల్వెఱచునో కదల
వరత్నదీపంబు లచలరూపముల - నొనరు మందానిలంబుల నొప్పుదాని,
నవిమానోదరకలితపుష్పములఁ - గొనకొన్నగంధముల్ గ్రోల నేతెంచి ;
లికి లోపలఁ జొరకొన్నతుమ్మెదల - చెలువున దీప్తుల చెన్నగ్గలించు,
మలద్వార హరినీలమణుల - భావింప నెంతయు భాసిల్లుదాని,
కొని తోఁటలఁ దమపిన్న నాఁడు - వలపించి తముఁబాసి వచ్చినఁ జూచి,
కులుచు షట్పదంబులతోడ వచ్చి - మొగి నున్నమల్లికాముకుళంబు లనఁగ,
ళమణులతో నలవడఁ గ్రుచ్చి - మానైనమౌక్తిక మణు లొప్పుదాని,

నేకాలందులుఁ గాని హృదయసమ్మదము - గైకొనుచుండిరి కడఁకతో నంతఁ
దల్లులు బాంధవు ల్దమ్ములు కపులు - వెల్లియై బలములు వేడ్కఁ నేతేరఁ
దేజంబు మెఱయ నందిగ్రామపురము - రాజశిరోమణి రాముండు సొచ్చె;
నంతఁ బుష్పకమున కర్చన లిచ్చి - యెంతయు భక్తితో నినకులేశ్వరుఁడు
తలఁచినప్పుడు రమ్ము ధననాథునొద్ద - నలకలోపలనుండు మనుచు వీడ్కొలిపె.
భరతుఁ డప్పుడు రాముపంచకుఁ జేరి - కరమొప్పఁ గరములు కడుభక్తి మొగిచి
"మీపాదుకలయందు మేదినీభార - మేపార నునిచి యే నింతకాలంబు
నవధానమతితోడ నాలస్య ముడిగి - యవనీశ! మీరాజ్య మరసితి నొప్ప"
నని చెప్పి పాదుక లర్థి నొప్పించి - వినతుఁడై యత్యంతవినయంబు మెఱసి
"వెలయ నయోధ్యకు వేంచేయవలయు - నొలసిన మునివేష ముచితంబు గాదు;
రాజమండనములు రమణమైఁ బూనుఁ - డీజటాభారంబు లీవల్కలములు
యానుండు మీ"రన్న మనుజవల్లభుఁడు - పూనిక నిండుట బుద్ధిలోఁ దలఁచి
యవుఁగాక యనవుడు నప్పుడు గదిసి - వివిధవిధిజ్ఞులు వెరవు భక్తియును
గలవారు కడఁకతో ఘనజటాబంధ - ములువీడ్వ నభ్యంగము లవధరించి
మ్మునుఁ దాను నుత్సవజలస్నాన - మిమ్ములఁ గావించి యినకులేశ్వరుఁడు
ప్రకటదివ్యాంబరాభరణమాల్యముల - నకలంకచిత్తుఁడై యమరఁ గైసేసె;
రణీతనూజకు దశరథాంగనలు - కరము ప్రియంబునఁ గైసేసి రెలమి
దతులు తారాది సుగ్రీవసతులు - ముదమొప్ప శృంగారములు సేసి రపుడు.
లోన హనుమంతుఁ డర్థిఁ దోడ్తేర - వేలసంఖ్యలు చెంచు విలుకాండ్రు గొలువ
లితజటావల్కలమ్ములతోడఁ - గొలఁదిమీఱినవేడ్కఁ గుహుఁ డేగుదెంచి,
వ్వాదిపిల్లులు చమరవాలములు - మవ్వంపుగజదంతమౌక్తికంబులును
టిదంష్ట్ర వేణుమౌక్తికములు సర్ప - నిటలసంభవమణు ల్నిబిడశార్దూల
ఖములు భేరుండనఖములు సింహ - నఖములు కృష్ణాజినంబులు మిగుల
జొంపుగోరోచనంబు కస్తూరి - వీణెలు తేనియ ల్వివిధంబులైన
ముల కావళ్ల, భయభక్తులాత్మ - మొలవఁ గానుకలుగా ముందటఁ బెట్టి,
డగాంచి యానందమున రాఘవునకుఁ - దడయక సాష్టాంగదండంబు వెట్టి,
లాగ్రహస్తుఁడై నిలుచున్నగుహుని - జటిలత్వ మీక్షించి జనలోక విభుఁడు,
కృపాజలధి నాతని నోలలార్చి - చనువిచ్చి, యమృతభాషల నిట్టులనియె.
రుచిరతేజ! చెంచులరాజ! నీదు - పిరిగొన్నభక్తియుఁ బెంపును దెంపు
పార నీవాయుసుతునిచే వింటి; - నింపుగా మాలోన నీవు నొక్కఁడవు
నాజడలు వల్కలములు విడిచి - పూనుము మాయట్ల భూపచిహ్నములు"
యానతిచ్చిన నరిగి వల్కలము - లును జటాపటలంబులును వేగ విడిచి,

